కురుగుంట హౌసింగ్ లేఅవుట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమి

వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలు

డిసెంబర్ 25 నాటికి పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు కింద జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి, అనుకున్న సమయంలోపు వాటిని పూర్తి చేయించాలని కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం రూరల్ పరిధిలోని కురుగుంట హౌసింగ్ లేఔట్‌ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కురుగుంట హౌసింగ్ లేఅట్‌లో మొత్తం 863 పట్టాలు ఇవ్వగా, ఇందులో 750 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయని చెప్పారు. ఆర్డీటీ ఆధ్వర్యంలో ఆప్షన్-3 కింద కొనసాగుతున్న ఇళ్ల నిర్మాణం డిసెంబర్ 25వ తేదీ నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసి ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేఅవుట్లో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, హౌసింగ్ డీఈ కృష్ణారావు, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, ఆర్డీటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ జమీల్ అహ్మద్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి పట్టుబిగిస్తున్నారా..!

◆ నియోజకవర్గాల్లో మార్పులు,చేర్పులపై దృష్టి

◆ ఇప్పటికే హిందూపురంలో మార్పు ◆ కదిరిపైనా అదే ఊహాగానాలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉమ్మడి అనంతపురం జిల్లా పార్టీ బాధ్యులుగానున్న విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్టీ అంశాలపై పట్టు బిగిస్తున్నట్టు ఆ పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇప్పటికే ఆయన మార్కు స్పష్టంగా కనిపిస్తోంది. కొన్ని మార్పులను ఇప్పటికే చేశారుకూడా. త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో మరిన్ని మార్పులు తీసుకొచ్చే దిశగా పావులు కదుపుతున్నట్టు కనిపిస్తోంది. ఆయన బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఒక్కొక్కటికీ సరిదిద్దే చర్యలు చేపట్టారు. ప్రారంభంలో ఆయన నియోజకవర్గాల వారీగా సమీక్షలు చేపట్టారు. ఈ సమీక్షల్లో నేతలతో ముఖాముఖీగా చర్చించారు. ఆయా నియోజకవర్గాల్లో నేతల పనితీరుపైనా ఆరా తీశారు. ఈ సందర్భంగా పార్టీ విజయానికి అందరూ కట్టుబడి పని చేయాల్సిందేనని సూచించారు. లేకుంటే చర్యలు తప్పవన్న హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం కొంత మందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. ఆ తరువాతి క్రమంలో మార్పులకు శ్రీకారం చుట్టారు. మొట్టమొదటి హిందూపురం నియోజకవర్గంలో ఇన్‌ఛార్జీని మార్చారు. 2019 ఎన్నికల నుంచి ఇన్‌ఛార్జిగా ఉన్న మహమ్మద్ ఇక్బాల్‌ను అక్కడి నుంచి తప్పించారు. దీపికాను నియజకవర్గ ఇన్‌ఛార్జీగా నియమించారు. ఆమెకు నాయకుల మధ్య కూడా కొంత తేడాలొచ్చాయి. వీటిని సరిదిద్దేందుకు నేరుగా ఆయనే రంగంలోకి దిగి అసమ్మతినేతలతో మాట్లాడి సర్దుబాటు చేసే దిశగా చర్యలు చేపట్టారు. టిడిపి ఆవిర్భావం నుంచి కంచుకోటగానున్న హిందూపురంలో వచ్చే ఎన్నికల్లో దెబ్బకొట్టేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నారన్న చర్చ రాజకీయవర్గాల్లో నడుస్తోంది. ఆ తురువాతి వంతుగా కదిరి నియోజకవర్గంపై దృష్టి సారించినట్టు తెలుస్తోంది. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా సిద్ధారెడ్డి ఉన్నారు. ఈసారి ఆయన కాకుండా మైనార్టీ అభ్యర్థిని అక్కడి నుంచి బరిలో దింపే ఆలోచనలోనున్నట్టు ప్రచారం సాగుతోంది. ఈ మేరకు ఇస్మాయల్, మక్బుల్ అన్న పేర్లు వినిపిస్తున్నాయి. అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే కూడా ఉండటంతో ఇప్పటికిప్పుడు ప్రకటించకపోవచ్చునన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో సత్యసాయి జిల్లాలోనూ, అనంతపురం జిల్లాలోనూ కొత్త వారికై రెండు, మూడు పేర్లను పరిశీలనలో పెట్టుకుని సర్వే టీమ్‌ల ద్వారానూ ఆరా తీసే పనిలోనున్నట్టు తెలుస్తోంది. ద్వితీయ శ్రేణి నాయకులు కూడా ఆయనతో నేరుగా కలసి తమతమ విజ్ఞాపనలను తెలిస్తుండటంతో నియోజకవర్గ నేతల్లో కొందరికి గుబులు రేపుతోంది. ఆయన నిర్ణయాలు ఏ విధంగా ఉంటాయోనన్న ఆందోళన సైతం నెలకొంది. ఇప్పటికే అనంతపురం జిల్లాలో కొన్ని నియోజకవర్గాల్లో నేతలకు అభ్యంతరాలున్నప్పటికీ ఆయన ద్వారా కొన్ని పనులు జరిగిపోతుండటం చూసి విస్మయంలోనూ ఉన్నారు. తాము కాదన్న వాటిని కూడా ఆయన చేయించేస్తే తమ పరిస్థితి ఏమిటన్న అసంతృప్తిని సన్నిహితుల వద్ద వ్యక్తం చేసినట్టు ప్రచారం సాగుతోంది. అయితే అధిష్టానం వద్ద ఆయనుకున్న పలుకుబడిని చూసి బాహాటంగా చెప్పలేక మౌనంగా ఉండిపోతుండటం గమనార్హం. ఏది ఏమైన వచ్చే ఎన్నికల సమయానికి ఆయన ఉమ్మడి జిల్లాలో అన్ని నియోజకవర్గాలపై పూర్తి స్థాయి పట్టుబిగించే సూచనలు కనిపిస్తున్నాయి.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

జిల్లా పరిశ్రమల శాఖ అధికారి జి.నాగరాజరావు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

స్టాండప్ ఇండియా పథకాన్ని ఎస్సీ, ఎస్టీ అవుత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ అధికారి జి.నాగరాజారావు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్టాండప్ ఇండియా పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2015 ఆగస్టు 15 వతేదీన ప్రారంభించిందన్నారు. దీని ద్వారా రూ.10 లక్షలు నుంచి కోటి రూపాయల వరకు రుణం పొందే అవకాశం ఉందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 560 యూనిట్లకు రుణాలు ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటివరకు 80 యూనిట్లకు ఇచ్చామని తెలిపారు. ప్రతి బ్యాంక్ ఒక ఎస్సీ, ఎస్టీ, ఒక మహిళా పారిశ్రామికవేత్తకు మొత్తం రెండు యూనిట్లకు రుణం ఇవ్వాల్సి ఉందన్నారు. ఈ పథకం కింద పరిశ్రమలు, సర్వీసింగ్, ట్రాన్స్‌పోర్ట్, వ్యాపార సంస్థలు నెలకొల్పవచ్చునని చెప్పారు. పరిశ్రమలు, వ్యాపారాలు ప్రారంభిచాలనుకునే ఎస్సీ,ఎస్టీ, మహిళలు ప్రాజెక్టు పెట్టుబడిలో 10 నుంచి 25 శాతం పెట్టుబడి పెడితే సరిపోతుందని తెలిపారు. తీసుకున్న రుణం ఏడు సంవత్సరాల లోపు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

వైసిపి మండల కన్వీనర్‌పై అసమ్మతిగళం

ఆయన్ను మార్చాలంటూ పట్టు

ప్రజాశక్తి - కుందుర్పి

కుందుర్పి మండల వైసిపి కన్వీనర్‌పై ఆ పార్టీ నేతలే కొందరు అసమ్మతి గలం విన్పిస్తున్నారు. మండలంలో పార్టీ అభివృద్ధి చెందాలంటే కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రిని మార్చాలంటూ అధిష్టానంను కోరుతున్నారు. ఇటీవల ఈయన తీరును కొందరు నేతలు బహిరంగానే తప్పుబడుతున్నారు. శనివారం నాడు కళ్యాణదుర్గంలో మంత్రి ఉషశ్రీ చరణ్‌ను కలిసేందుకు కుందుర్పి వైసిపి నాయకులు వెళ్లారు. ఈ సమయంలో మండల కన్వీనర్‌పై కుందుర్పి ఎంపిటిసి భర్త గంగమ్మ హనుమంతరాయుడు, బసాపురం ఎంపీటీసీ భీమిరెడ్డి, వైస్ ఎంపిపి శ్రీలక్ష్మి అజయ్‌బాబు, సచివాలయ కన్వీనర్ సురేష్, మాజీ ఎంపిటిసి మంజునాథ, కేశన్న తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి మండల కన్వీనర్ నిర్లక్ష్య ధోరణితో రూ.25 కోట్ల వ్యయంతో కుందుర్పికి రావాల్సిన గురుకుల పాఠశాల రాకుండా పోయిందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటిదాకా ఒక్కసారి కూడా ఆయన కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయలేదన్నారు. ఎన్నికల సమయంలో కొన్ని గ్రామపంచాయతీల్లో పార్టీలోనే రెబల్ అభ్యర్థుల చేత పోటీ చేయించారని చెప్పారు. కుందుర్పి ఆలయ ధర్మకర్తగా ఉన్న ఆయన అధిక శాతం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. వైసిపి అభివృద్ధికి ఏమాత్రం సహకరించని ఆయన్న కన్వీనర్‌గా ఉంచరాదన్నారు. దీనిపై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే, మంత్రి కెవి.ఉషశ్రీ చరణ్, జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్యలు దృష్టి సారించి ఆయన్ను కన్వీనర్ పోస్టు నుంచి తప్పించాలని కోరారు.

ప్రపంచ బధిరుల దినోత్సవం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం నగరంలోని ఎంపిడిఒ కార్యాలయం సమావేశ మందిరంలో విభిన్న ప్రతిభావంతుల, హిజ్ర, వయోవద్ధుల సంక్షేమ శాఖ, అనంతపురం జిల్లా అసోసియేషన్ ఫర్ ద డెఫ్ సంయుక్త ఆధ్వర్యంలో 64వ ప్రపంచ బధిరుల దినోత్సవం, ఇంటర్నేషనల్ డే ఆఫ్ సైన్ లాంగ్వేజ్ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం విభిన్న ప్రతిభావంతులు, హిజ్ర, వయోవద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఎస్.అబ్దుల్ రసూల్, విభిన్న ప్రతిభావంతుల చట్టం-2016 రాష్ట్ర సలహాదారు ఎఎల్.లక్ష్మి నరసింహం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్ అభివద్ధి కాక ముందు సమాజంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న బధిరులు నేడు సమాజంలో అందరితో పాటు జీవనం కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఎస్.సిద్ధార్థ, అధ్యక్షులు హెచ్.రాఘవేంద్ర పాల్గొన్నారు.



నిరవధిక దీక్ష చేస్తున్న కాలవ శ్రీనివాసులు, మద్దతుగా కూర్చున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

'కాలవ' నిరవధిక దీక్ష కొనసాగింపు

ప్రజాశక్తి-రాయదుర్గం

చంద్రబాబును విడుదల చేయాలని కోరుతూ మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష శనివారం రెండవ రోజు కూడా కొనసాగింది. దీక్షలో అనేకమంది పాల్గొన్నారు. ఈయనకు కళ్యాణదుర్గం ఇన్‌ఛార్జి ఉమామహేశ్వర నాయుడు, మాజీ ఎమ్మెల్యే హనుమంతురాయ చౌదరి, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహ కారదర్శి నారాయణస్వామి, మల్లికార్జున, ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంజనేయులు, తదితరులు సంఘీభావం తెలిపారు. రెండవ రోజు దీక్షలో టిడిపి నాయకులు నాగరాజు, హనుమంతురెడ్డి, హనుమంతు, వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

'కాలవ' ఆరోగ్యంపై అచ్చెన్నాయుడు ఆరా..!

కాలవ శ్రీనివాసులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రెండో రోజుకు చేరుకోవడంతో ఆయన ఆరోగ్యంపై టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆరాతీశాడు. ఇందులో భాగంగా ఫోనులో కాలవతో మాట్లాడి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. నిరవధిక దీక్ష సాహసోపేతమైన నిర్ణయమని, ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలని అచ్చెన్న సూచించారు. అలాగే ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఫోన్ ద్వారా కాలవను పరామర్శించారు. ఆరోగ్యం జాగ్రత్తగా చేసుకుంటూనే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేద్దామని తెలిపారు. మాజీమంత్రి పరిటాల సునీత ఫోను చేసి మాజీమంత్రి కాలవతో మాట్లాడారు. ఉన్నఫలంగా నిరవధిక నిరసనకు పూనుకోవడం వల్ల తాను రాలేకపోయినట్లు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం రాయదుర్గం వచ్చి స్వయంగా పరామర్శిస్తానని సునీత చెప్పారు. వీరితో పాటు పలువురు జిల్లా, రాష్ట్ర పార్టీ నాయకులు కాలవ శ్రీనివాసులు చేపట్టిన దీక్ష విజయవంతం కావాలని, చంద్రబాబు త్వరలోనే బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఒపిఎస్‌ను అమలు చేయాల్సిందే..

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టదాయంగా ఉన్న సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను అమలు చేయాల్సిందేనని ఫ్యాప్టో నేతలు డిమాండ్ చేశారు. జిపిఎస్ అమలుకు క్యాబినెట్ ఆమోదం తెలపడాన్ని నిరసిస్తూ ఫ్యాప్టో, ఎపిసిపిఎస్ఇఎ ఆధ్వర్యంలో శనివారం జిల్లావ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. ఇందులో భాగంగా నగరంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఫ్యాప్టో జిల్లా చైర్మన్ ఎస్.సిరాజుద్దీన్, సెక్రటరీ జనరల్ జి.లింగమూర్తి, ఏపిసిపిఎస్ఇఎ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.రామన్న, ఎపిఎస్టీఒ సంఘం నగర అధ్యక్షులు ఎం.మనోహర్‌రెడ్డి, ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కో ఛైర్మన్ జావీద్ మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికల హామీ మేరకు ఓపిఎస్ అమలు చేయాల్సిందే అన్నారు. బలవంతంగా జిపిఎస్ అమలు చేస్తామంటూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఒప్పుకునేది లేదన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఈ నెల 25న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాప్టో నాయకులు కులశేఖర్‌రెడ్డి, సూర్యుడు, రామాంజి, తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి : జీపీఎస్‌ని వ్యతిరేకిస్తూ పాత పెన్షన్‌ను అమలు చేయాలని కోరుతూ ఫ్యాప్టో నాయకులు డేనియల్ ఆధ్వర్యంలో శనివారం

ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఆందోళనలు

పట్టణంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించిన గ్యారంటీ పెన్షన్ విధానాన్ని ఒప్పుకేనేది లేదన్నారు. సిపిఎస్‌కు మరో రూపాంతరమే జిపిఎస్ అన్నారు. సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయల సంఘాల నాయకులు రఘురామిరెడ్డి, రాందాస్‌రెడ్డి, రఘురామయ్య, శ్రీరాములు, జయచంద్ర, విజయకుమార్, రాంకిశోర్, అంజన్, అంకాల యాదవ్, ఓబయ్య, మంజుల, అలివేలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాయదుర్గం : జిపిఎస్, సిపిఎస్ విధానాలను వెంటనే రద్దు చేయాలని ఫ్యాప్టో ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ మారుతికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు వెంకటరామిరెడ్డి, హనుమంతురెడ్డి, రామాంజనేయులు, పద్మ, ప్రేమనాథరెడ్డి, రంగనాథ్, నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న వివిధ సంఘాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉరవకొండ : సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని

అనంతపురంలో ఆందోళన చేస్తున్న ఫ్యాప్టో నాయకులు

ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్, అసోసియేట్ ప్రధాన కార్యదర్శి బి.హనుమప్ప డిమాండ్ చేశారు. శనివారం ఉరవకొండలో రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఎస్‌కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని విస్మరించారన్నారు. ఇప్పటికైనా సిఎం జగన్ నిరంకుశ విధానాన్ని విడనాడి రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ హరిప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బీసీ ఓబన్న, తలారి నరసింహులు, ఇమామ్, చంద్ర, కార్యవర్గ సభ్యులు మీసాల రామాంజనేయులు, మల్లేష్, శర్మస్, హరిహరనాథ్, యుగంధర్, రేణుక, శ్రీవాణి, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని మృతికి కారణమైన పాఠశాల సీజ్

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణంలో విద్యార్థిని మృతికి కారణమైన శ్రీవిద్య ప్రయివేటు పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారులు శనివారం సీజ్ చేశారు. విద్యార్థిని మృతికి నిరసనగా విద్యార్థి సంఘాలు బందుకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దీంతో స్పందించిన ఉన్నతాధికారులు శనివారం పాఠశాలకు చేరుకుని ఘటనపై విచారించి పాఠశాలను సీజ్ చేశారు. పాఠశాలకు డిఇఒ వచ్చిన విషయాలన్ని తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలో దాదాపు 12 పాఠశాలలు బండల షెడ్లలో నిర్వహిస్తున్నారన్నారు. వాటిని వెంటనే సీజ్ చేయడంతోపాటు ఆయా పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందుకు డిఇఒ స్పందించి బండల షెడ్లలో పాఠశాలలు నిర్వహిస్తున్న యాజమాన్యాలను గుర్తించి త్వరలోనే నోటీసులు జారీ చేస్తామన్నారు. నోటీసులకు స్పందించి పాఠశాలలను మార్చుకోకపోతే సీజ్ చేయడంతోపాటు కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్‌నాయక్, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకీ, ఏబీవీపీ కార్యదర్శి శివకుమార్, చందు తదితర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలను సీజ్ చేస్తున్న విద్యాశాఖ అధికారులు

టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : డిఇఒ

ప్రజాశక్తి-అనంతపురంసిటీ

ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని డిఇఒ వి.నాగరాజు ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం అనంతపురం రూరల్ మండలం కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిఇఒ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా నాడు-నేడు-2 పనులను పరిశీలించారు. తర్వాత 7వ తరగతి, 10వ తరగతి విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని హెచ్ఎంని ఆదేశించారు. అలాగే మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, టీచర్లు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఒ నాగరాజు

అన్ని ఆధారాలతోనే చంద్రబాబు అరెస్టు : విప్ కాపు

విలేకరులతో మాట్లాడుతున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం : స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కుంభకోణంలో చంద్రబాబు ప్రమేయం ఉందని సాక్షాధారాలతో నిరూపణ అయినందున సిఐడి అధికారులు అరెస్టు చేశారని విప్ కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ రూ.371 కోట్ల అవినీతి కుంభకోణంలో చంద్రబాబు ఇరుక్కోగా అంతకంటే ఎక్కువ అవినీతి సొమ్మును మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు సంపాధించారన్నారు. చంద్రబాబు కరడు కట్టిన దొంగ అని విమర్శించారు. ఇంతకాలం టెక్నికల్ రీజన్ పేరిట స్టేలతో కాలం గడిపారని, ఇకపై ఆయనకు అలాంటి అవకాశాలు ఉండవన్నారు. ధైర్యం ఉంటే ఈ కేసును సిబిఐ దర్యాప్తుకు బదిలీ చేయమని చంద్రబాబు అడగాలన్నారు. టిడిపి ఎప్పుడూ కుట్ర, కుతంత్రాలపై ఆధారపడి రాజకీయం చేస్తుందన్నారు. త్వరలోనే చంద్రబాబుకు ఫైబర్ నెట్, అసైన్మెంట్ భూముల కుంభకోణం కేసులో కూడా నోటీసులు వస్తాయన్నారు. ఇక ఆయనకు కాలం చెల్లిందని, ఆయన కుమారుడు లోకేష్ అడ్రస్ ఎక్కడో తెలియకుండా పోయిందన్నారు. టిడిపి చాప్టర్ క్లోజ్ అయిందన్నారు. ఈ సమావేశంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, రాయదుర్గం పట్టణ అధ్యక్షుడు శివప్ప, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఉపేంద్రరెడ్డి, గృహ నిర్మాణ సంస్థ రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాసులు, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ శ్రీనివాసులు, మున్సిపల్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

యువత నైపుణ్యాలను పెంచుకోవాలి

జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ

ప్రజాశక్తి-అనంతపురం

యువత నైపుణ్యాలను పెంచుకుంటేనే నేటి పోటీ ప్రపంచంలో రాణించే అవకాశం ఉందని జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌వి.సత్యనారాయణ తెలిపారు. శనివారం స్థానిక కళాశాల ఆడిటోరియంలో ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్, ఇంజినీరింగ్ కళాశాల స్కిల్ డెవలప్‌మెంట్ ఇంకుబేసిన్ సెంటర్ ఆధ్వర్యంలో వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రిత్వ శాఖ, కేంద్రీయ మానవ వనరుల శాఖ, అఖిల భారత సాంకేతిక విద్యామండలి వారు ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ జరిగిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ఎంపికైన టీమ్‌ల ఆలోచనలు, ప్రాజెక్టులను స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ వారికి పంపుతారన్నారు. వారు ఆమోదించిన ప్రాజెక్టు టీమ్‌లు, ప్రాజెక్టులను కార్యాచరణలో పెట్టి చెన్నైలోని బిఎస్ అబదూర్ రహిమాన్ క్రెసెంట్ ఇన్సటూట్‌లో జరిగే నమూన ప్రదర్శనలో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. సదస్సు కోఆర్డినేటర్ జి.మమత మాట్లాడుతూ కొత్త అవిష్కరణల కోసం విద్యార్థులు కృషి చేయాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. అనంతరం 30 ప్రాజెక్టు టీమ్‌లు వారి ఆలోచనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఇ.అరుణకాంతి, ఎ.పి.శివకుమార్, ఎస్.చంద్రమోహన్‌రెడ్డి, ఎం.రామశేఖరరెడ్డి, బి.దిలీప్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌వి సత్యనారాయణ

ఎస్పీని కలిసిన గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్

ఎస్పీకి బొకే అందజేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్ఎం ఉమామోహన్‌రెడ్డి దంపతులు

అనంతపురం కలెక్టరేట్ : ఎస్పీగా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన కెకెఎన్ అన్బురాజన్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్ఎం ఉమామోహన్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమెతోపాటు భర్త, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఎల్ఎం.మోహన్‌రెడ్డి కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా త్వరలోనే జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించాలని కోరగా ఇందుకు ఎస్పీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అలాగే ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బిసిఆర్.దాస్, తదితరులు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి దినపత్రిక
విలేకర్లు కావలెను
ప్రజాశక్తి దినపత్రికలో పనిచేసేందుకు క్రింది తెలిపిన మండల కేంద్రాల్లో విలేకర్లు కావలెను.
అర్హత : ఇంటర్ ఉత్తీర్ణత, జర్నలిజంపై ఆసక్తి, సమస్యల పట్ల అవగాహన
-: విలేకరులు కావలసిన ప్రాంతం:- -: అనంతపురం జిల్లా :-
రాప్తాడు, కూడేరు, పామిడి, వజ్రకరూర్, ఉరవకొండ రూరల్, కంబదూరు, కళ్యాణదుర్గం రూరల్, అనంతపురం రూరల్, అనంతపురం టౌన్, యల్లనూరు
ఇంటర్వ్యూ : తేది 25-09-2023 సోమవారం ఉదయం 10 గంటలకు
సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు : 9490099311, 312, 313
ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం, అనంతపురం
D.No:42/2, Near Old VRL Godown, Ballari Road, Ananthapuramu-515001.

ప్రజాశక్తి
www.prajasakti.com

చిన్నారి కీర్తన కుటుంబానికి న్యాయం చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ - పట్టణ బంద్ విజయవంతం

నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణంలోని శ్రీవిద్య పాఠశాల తరగతి గదిలో బండ పడి మృతి చెందిన విద్యార్థిని కీర్తనా కుటుంబానికి యాజమాన్యం న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ డిమాండ్ చేశారు. చిన్నారి మృతికి నిరసనగా శనివారం పట్టణంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవిద్య పాఠశాలలో బండ పడి విద్యార్థి కీర్తన మృతిచెందడం బాధాకరమన్నారు. విద్యార్థుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణంలోని ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో కనీస నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా బండలు, రేకుల షెడ్ల మధ్య నిర్వహిస్తున్న పాఠవాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. కేవలం ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రం విద్యాశాఖ అధికారులు హడావుడి చేసి కొంతమేరకు జరిమానా విధించి చేతులు దులుపుకుంటున్నారన్నారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. కొన్ని ప్రయివేటు పాఠశాలలకు అనుబంధంగా హాస్టళ్లు ఏర్పాటు చేసుకుని విద్యార్థుల నుంచి అధిక పీజుల వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. ఘటన జరిగిన తర్వాత డీఈఓ స్పందించి పాఠశాలను సీజ్ చేయడం హర్షణీయమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణం స్పందించి నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న పాఠశాలలను తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇకపోతే పట్టణం బందుకు పిలుపునిచ్చిన వెంటనే పోలీసులు ముందస్తుగా విద్యార్థి నాయకులను అరెస్టు చేశారని, అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరన్నది పోలీసులు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్, విద్యార్థి సంఘం నాయకులు వై టి సి రమేష్, చెర్రీ, శివ, రఘు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్ఐ.శ్రీనివాసులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రఘునందన్ సూచించారు. అసోసియేషన్ ఫర్ గ్లోబల్ రూరల్ అలెర్ట్ (ఆగ్రా) సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో రోడ్డు ప్రమాదాలు-నివారణ అనే అంశంపై సంస్థ అధ్యక్షులు ఆశ్వర్థ నారాయణస్వామి అధ్యక్షత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనం నడిపే విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగితే ఎంతో ఆనందంగా బతికే కుటుంబానికి శోకం మిగిల్చినవారం అవుతామన్నారు. కావున మన కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకుని వాహనాలను నడపాలని కోరారు. ముఖ్యంగా ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గుంతలను చూసుకుని వాహనాలను నడపాలన్నారు. కనీసం 18 ఏళ్ల వయస్సు వచ్చేవరకూ వాహనాలు నడపడం చట్ట విరుద్ధమన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్‌లు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వసుంధర, ప్రయివేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యం రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు శారద, నాగరాజు, ఎన్జీఓ రామప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

'పీవీకేకే'లో ప్రాంగణ నియామకాలు

అనంతపురం : స్థానిక రుద్రంపేటలో ఉన్న పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 12 మంది ఉద్యోగులకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు తెలిపారు. ఈ సంధర్భంగా కళాశాల మాట్లాడుతూ 2021, 2022, 2023లో బీటెక్, ఎంబిఎ పూర్తి చేసుకున్న విద్యార్థులకు 24బై7 ఏఐ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. ఇంటర్వ్యూలకు దాదాపు 200 మంది హాజరవగా 12 మంది వార్షికాదాయం రూ.3.2లక్షలతో ఉద్యోగులకు ఎంపికైటనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ పల్లె కిషోర్, కోశాధికారి సింధూరరెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్రాంగణ నియామక అధికారి భానుకిరణ్, సంస్థ ప్రతినిధులు తిరు, సుజన్, తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో పేదలకు ఆరోగ్య భరోసా

ఉరవకొండ : ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య భరోసా ఇచ్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని వెలిగొండ సర్పంచి వీరాంజనేయులు, వైసీపీ నాయకులు నాగప్ప తెలిపారు. జగనన్న ఆరోగ్య సరక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం వెలిగొండ గ్రామంలో ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ఎవరికైనా దీర్ఘకాలిక సమస్యలు, ఇతర సమస్యలు ఉంటే వైద్యసిబ్బందికి తెలియజేస్తే వారు ఇంటి వద్దకే వచ్చి బీపీ, రక్త పరీక్షలు, పల్స్, తదితర పరీక్షలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోండి

శింగనమల : పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా స్థలం ఉండి ఇల్లు కావాలనుకునేవారు దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ డిఇ శ్రీమన్నారాయణ సూచించారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనెల26వతేదీలోపు ఇల్లు కావాలనుకునే వారు ఆయా సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపిడిఒ నిర్మలాకుమారి, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

'స్వచ్ఛత'కు అధిక ప్రాధాన్యత : మేయర్

స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ మహమ్మద్ వసీం

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

నగరంలో స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మేయర్ మహమ్మద్ వసీం తెలిపారు. స్వచ్ఛతా హీ కార్యక్రమంలో భాగంగా శనివారం నగర పరిధిలోని లక్ష్మీనగర్ జన్మభూమి పార్కును శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఇండియన్ స్వచ్ఛత లీగ్-2లో భాగంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మాత్రమే పారిశుధ్య అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనే వారన్నారు. అయితే మేధావులు, ప్రజలను భాగస్వామ్యం చేయాలన్న సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఇప్పటికే యువతను భాగస్వామ్యం చేస్తూ మొక్కలు నాటడం, పార్కులను శుభ్రం చేయడం, 2కే రన్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి, విజయభాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్లు సైపుల్లా, అనిల్‌కుమార్‌రెడ్డి, రామ్, కార్యదర్శి సంగం శ్రీనివాసులు, ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నార్పల : మండల కేంద్రంలో డిఎల్‌పిఒ సుమన జయంతి, ఎంపిడిఒ దివాకర్ ఆధ్వర్యంలో స్వచ్ఛతే సేవా ర్యాలీ నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ గాంధీ సర్కిల్ వరకూ సాగింది. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్డి ఆవశ్యకతను వివరించారు. అనంతరం స్థానిక కస్తూరిబా పాఠశాలలో విద్యార్థినిలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచి మనీలాసుప్రియ, మండల విద్యాధికారి నారపరెడ్డి, నార్పల ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, కస్తూరిబా పాఠశాల ఎస్ఓ నిర్మల, పంచాయతీ కార్యదర్శులు అశ్వర్థనాయుడు, పరశురాముడు, పంచాయతీ కార్మికులు ప్రభుదాస్, శివశంకర్, నారాయణస్వామి శెట్టి, శంకర్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : స్వచ్ఛత సేవా 2.0 కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద రాయదుర్గం మున్సిపల్ పబ్లిక్ హెల్త్‌వర్కర్లకు హెల్త్ క్యాంపు, 'తడిచెత్త-పొడిచెత్త' వేరు చేసే శిధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళు శిల్ప మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ఈ హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే 'తడిచెత్త-పొడి చెత్త' వేరు చేసే విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సందేశ్‌కుమార్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ వలిబాషా, శానిటరీ ఇన్స్‌పెక్టర్ జగదీష్, మేనేజర్ ప్రసాద్, వార్డు సభ్యులు శారద, శ్రీలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ శ్రీనివాసులు వార్డు ఇన్‌ఛార్జి శివ, ఇస్మాయిల్, బషీర్, సిబ్బంది, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో మౌర్య పాఠశాల కరస్పాండెంట్ ఆంజనేయులు, సిబ్బంది

క్రీడల్లో 'మౌర్య' విద్యార్థుల ప్రతిభ

పెద్దపప్పూరు : మండలంలోని పెద్ద పొడమలలో జరిగిన నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలలో మౌర్య పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాడెంట్ లక్కినేని ఆంజనేయులు తెలిపారు. ఖోఖోలో లాస్య, కబడ్డీలో పూజిత, నరసింహా, రన్నింగ్‌లో అరుణ్, శివశంకర్‌రెడ్డి, సాయితేజ, షటిల్‌లో పల్లవి, ప్రహర్షిణి షాట్‌పుట్‌లో సతీష్, 800 మీటర్ల రన్నింగ్‌లో గోపీ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ట్రోఫీలు అందుకున్నట్లు తెలిపారు. అంతేగాకుండా జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్‌ను ఘనంగా సత్కరించారు.

బొడ్రాయికి జలాభిషేకం

బెలుగుప్ప : వర్షం కురవాలని మండల కేంద్రంతోపాటు ఎర్రగుడి గ్రామంలో శనివారం బొడ్రాయికి 101 బిందెలతో జలాభిషేకం చేశారు. అంతకుముందు మండల కేంద్రంలోని వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామేశ్వర దేవాలయంలో ఏడు రోజులుపాటు సప్త భజన చేస్తున్నారు. ఇప్పటికైనా దేవుడు కరుణించి వర్షం కురవాలని కోరారు.

గర్భకోశ చికిత్స శిబిరం

ప్రజాశక్తి-నార్పల

మండల పరిధిలోని గుంజేపల్లి గ్రామంలో బి.పప్పూరు పశువైద్య అధికారిణి డాక్టర్ రాధిక అధ్వర్యంలో శనివారం ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ 90 శాతం ఖచ్చితత్వంతో పేయి దూడల పుట్టుక కోసం లింగ నిర్ధారిత వీర్యంతో కృతిమ గర్భధారణ చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసమే మంచి పశువుల ఎన్నిక, రైతుల అవగాహన కోసం ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకోసం రెండు సూదులకు రూ.1350 కాగా రూ.850 సబ్సిడీ పోనూ రూ.500 మాత్రమే రైతులు చెల్లించాల్సి ఉందన్నారు. రెండు సూదులు వేసినా కట్టకపోతే రూ.500 ఇవ్వనున్నట్లు తెలిపారు. పొరపాటున కుర్రదూడ పుడితే రూ.250 వెనక్కి తిరిగి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధిక, వి.ఎ.శ్రీనివాసనాయుడు, ఎహెచ్ఎ చైతన్య, గోపాల మిత్రలు నరసప్ప, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలి

జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మమత

ప్రజాశక్తి-ఉరవకొండ

విద్యార్థులు సేవాభవం అలవర్చుకోవాలని ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మమత సూచించారు. శనివారం ఉరవకొండలోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలో ఆమె మాట్లాడుతూ నేటి విద్యార్థులు విద్యతోపాటు సమాజంలో అవసరమైన వారికి సేవ చేయడం అలవర్చుకోవాలన్నారు. ముఖ్యంగా క్రమశిక్షణతో మెలిగి బాగా చదువుకొని బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లక్ష్మీనారాయణ, ప్రసాద్, హమీద్, ఒకేషనల్ అధ్యాపకులు ప్రసాద్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మమత

తలనీలాల సేకరణ హక్కు కోసం వేలం

గుత్తి : మండలంలోని తొండపాడు గ్రామంలో వెలిసిన శ్రీ బొలికొండ రంగనాథ స్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన తలనీలాలు సేకరణ హక్కు కోసం శనివారం వేలంపాట నిర్వహించారు. ఆలయ ఆవరణలో కార్యనిర్వాహణాధికారి వి. దేవదాసు సమక్షంలో బహిరంగ వేలంపాట నిర్వహించగా అనసూయమ్మ రూ.1.80 లక్షలకు పాట పాడి హక్కును దక్కించుకున్నారు. దీంతో పోయిన ఏడాది కంటే ఈసారి రూ.10 వేలు అధికంగా వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ వేల్పుల సోమశేఖర్ యాదవ్, సభ్యులు డేగా బాల రంగయ్య, ఎస్.ప్రమీల గౌడ్, సింగిల్ విండో అధ్యక్షుడు ఎన్. పురుషోత్తం యాదవ్, దేవదాయ శాఖ సిబ్బంది రామకృష్ణ, బాలమోహన్, తదితరులు పాల్గొన్నారు.

జనసేన, టిడిపి పొత్తుతో జగన్ వెన్నులో వణుకు

నార్పల : జనసేన, తెలుగుదేశం పార్టీల కలయికతో ముఖ్యమంత్రి జగన్ వెన్నులో వణుకు పుట్టిందని జనసేన నాయకులు కొండిశెట్టి ప్రవీణ్‌కుమార్ ఎద్దేవా చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్యకర్తలకు క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని క్రియాశీలక సభ్యత్వ తీసుకున్న కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతా రామకృష్ణ, రహమతుల్లా, యశ్వంత్, అమీర్, బాబా నజీర్, అశోక్, గిరీష్, అన్సర్ బాషా, జగదీష్, నాగేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

గుత్తి : బాల్య వివాహాలతో అనేక అనర్థాలు జరుగుతాయని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పుష్ప, ఎంఎస్ కె.ఫిరోజ్ తెలిపారు. శనివారం మండలంలోని తురకపల్లి గ్రామంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలను బాగా చదివించాలని చెప్పారు. బాల్య వివాహాలు చేస్తే కటకటాల పాలవుతారు అన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

వాలంటీరు పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

కళ్యాణదుర్గం : మున్సిపాలిటీ పరిధిలో ఖాళీగా ఉన్న వాలంటీరు పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ వెంకటేశులు శనివారం ఒక ప్రకటలో తెలిపారు. పట్టణంలోని ఇందిరమ్మకాలనీ సచివాలయం పరిధిలో ఒక వాలంటీర్ స్థానం ఖాళీగా ఉందన్నారు. కావున అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కోలాహలంగా గణేష్ నిమజ్జనం

ఉరవకొండ : విడపనకల్ మండలవ్యాప్తంగా వినాయక నిమజ్జన వేడుకలు కోలాహలంగా సాగాయి. ముందుగా ఆయా మండపాల నిర్వాహకులు అందంగా అలంకరించిన ట్రాక్టర్లపై వినాయక ప్రతిమలను కొలువుదీర్చి పురవీధుల గుండా ఊరేగించారు. ముఖ్యంగా గడేకల్ గ్రామంలో వీరశైవ లింగాయత్‌ల ఆధ్వర్యంలో శివాలయంలో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమను భజన పాటలతో డప్పుల కోలాహల మధ్య నిమజ్జనానికి తరలించారు.

కాలువ పూడికతీత పనుల పరిశీలన

పూడికతీత పనులను పరిశీలిస్తున్న చిట్రెడ్డి సత్యనారాయణరెడ్డి

అనంతపురం : హంద్రీనీవా నుంచి బండమీదపల్లి చెరువుకు నీరు వచ్చే కాలువల పూడికతీత పనులను రాప్తాడు ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బండమీదపల్లి చెరువు నీరు వచ్చే కాలవ పూడికతో నిండిపోవడంతో విషయాన్ని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండమీదపల్లి సర్పంచి ఉమా పక్కీరప్ప, ఎంపిటిసి సూర్యనారాయణ, హంపాపురం స్కూల్ కమిటీ ఛైర్మన్ సింగారప్ప, వైసిపి నాయకులు మారక సుబ్బారెడ్డి, సాయినాథ్‌రెడ్డి, సూరి, తదితరులు పాల్గొన్నారు.

20 మంది బైండోవర్

పుట్లూరు : మండల పరిధిలోని గరువుచింతలపల్లి గ్రామానికి చెందిన పలువురిని శనివారం బైండోవర్ చేసి తహశీల్దార్ మోహన్‌కుమార్ ఎదుట హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు. తరచూ గ్రామంలో గొడవ పడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు కామేటి దామోదర్ వర్గానికి చెందిన పదిమందిని, మంజుల పెద్ద నాగలింగ వర్గానికి చెందిన మరో పదిమందిని తహశీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసినట్లు తెలిపారు.

రాజకీయ రచ్చ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు అరెస్టుతో రాజకీయ రచ్చ మొదలైంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎక్కడ చూసినా దీనిచుట్టూ చర్చలు నడుస్తున్నాయి. సామాన్యులు మొదలుకొని విద్యావంతులు, అన్ని వర్గాల ప్రజల్లో ఇదే అంశంపైనే ఎక్కువగా చర్చించుకుంటున్నారు. వైసిపికి మద్దతుగానున్న వారేమో చంద్రబాబు తప్పు చేశారు కాబట్టి జైలుకెళ్లారని సమర్థించుకుంటూ ఉండగా, ప్రతిపక్ష టిడిపి మద్దతుదారులు కక్ష సాధింపు చర్య అన్న వాదనలు వినిపిస్తున్నాయి. రాజకీయంగానూ ఈ అంశంపైనే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధమూ కొనసాగుతూనే ఉంది. ఇక టిడిపి నాయకులు పెద్దఎత్తున నిరసనలు, వివిధ రూపాల్లో కార్యక్రమాలను ఈ అంశంపైనే ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారు. నిత్యం ఏదో రూపంలో కార్యక్రమాలను దీనిపై చేపడుతూ వస్తున్నారు. కొవ్వొత్తుల ర్యాలీలు కొన్ని చోట్ల చేస్తే, మరికొన్ని చోట్ల రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నారు. ఇక ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, అనంతపురం జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు ఏకంగా రాయదుర్గంలో నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ఇదే సమయంలో అసెంబ్లి సమావేశాలు జరుగుతున్నాయి. అక్కడా ఇదే అంశంపై రచ్చ నడుస్తోంది. ఈ రచ్చ నడుమే వినాయక చవితి పండుగ జరిగిపోయింది. కరువు పరిస్థితుల నేపథ్యంలో వచ్చిన పండుగ ఇళ్లలో పెద్దగా జరపలేకపోయినప్పటికీ వీధుల్లో మాత్రం మారుమోగి పోమాయి. ఎన్నికల సంవత్సరం కూడా కావడంతో నాయకుల తోడ్పాటు కూడా కొంత తోడై పెద్దఎత్తున విగ్రహాల ఏర్పాట్లు జరిగాయి. వీటిని మూడు, ఐదు రోజుల వ్యవధిలో నిమజ్జనాలు పూర్తయ్యాయి. ఎక్కడా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకపోయినప్పటికీ డీజేల చప్పుళ్లు, నృత్యాలు హోరెత్తాయి. ఈ సందడిలో నృత్యం చేస్తూ ఒక యువకుడు మృతిచెందిన ఘటన ధర్మవరంలో చోటు చేసుకుంది. గతేడాది ఇదే రకంగా గుత్తి ప్రాంతంలోనూ ఒక యువకుడు చనిపోయాడు. డిజె చప్పుళ్లు ప్రాణాంతకమని వైద్యులు చెబుతున్నా యువత దీన్ని లెక్క చేయకుండా ఏర్పాటు చేస్తున్నారు. దేవుడిపై భక్తి ఎలాగున్నా నిమజ్జన సమయంలో మాత్రం మత్తులో తూగింది. యువతులు సైతం ఈ కార్యక్రమంలో చురగ్గా పాల్గొనడం గమనార్హం. అటు రాజకీయ రచ్చ, ఇటు వినాయక చవితి ఉత్సహంలో అసలు సమస్యలు మరుగయ్యాయి. వర్షాభావంతో ఇప్పటికే పంటలు పూర్తిగా దెబ్బతిని ఉన్నాయి. సెప్టెంబర్‌లో కొంతపడినప్పటికీ పంటల సాగుకు ఏమంతగా ఉపయోగపడే విధంగా లేవనే వ్యవసాయ శాస్త్రవేత్తలు సైతం చెబుతున్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. కరువు మండలాలు ప్రకటించాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. దీనిపై అధికారులకు వినతిపత్రాలను సైతం అందజేసింది. అయితే ప్రభుత్వం ఇప్పటికీ కరువు మండలాల ప్రకటనపై స్పష్టతనివ్వడం లేదు. ఇంకా వేచి చూసే ధోరణే అనుసరిస్తోంది. అయితే ఇప్పటికే రైతుకు జరగాల్సిన నష్టం జరిగిపోయిందని రైతు సంఘాల నాయకులు చెబుతున్నారు. పంట సాగు చేసే సమయం, అదును దాటినందున కరువు మండలాలు ప్రకటించి రైతును ఆదుకునే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కాని అధికారపార్టీ రాజకీయపరమైన అంశాలపైనే దృష్టి సారిస్తోంది.తప్ప రైతాంగ సమస్యలపై దృష్టి లేదన్న విమర్శలూ వ్యక్తమవుతున్నాయి. కరువు సహాయక చర్యలపై ఇప్పటి నుంచే దృష్టి సారించకపోతే రాబోయే వేసవి సమయానికి మరింత తీవ్రమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని చెబుతున్నారు.

In the Court of the Hon'ble IIIrd Addl. Junior Civil Judge (Pro & Excise Court), Anantapuramu.
O.S. No: 1630/2022

Between:-
R. Hari Kumar (Daied by L.Rs)
1. Smt. K.Swathi
2. Rage Vindya Gowd
3. Rage Rishika
4. Rage Ganashyam
2 to 4 are minors rep. by natural guardian/mother/D.I ...Plaintiffs
And
K.O. Sreedhar ...Defendent

Notice to Defendant

K.O. Sreedhar S/o.K.O.Ramaiah Residing at D.No.25/33-A, Prabhakar Street, Old Town, Anantapuram City & Dist.

ఇందు మూలముగా తెలియజేయడము ఏమనగా ప్రతివాది హాజరు నిమిత్తం పై కోర్టు నందు 16-10-2023వ తేది వాయిదా ఉన్నది. కావున పై తేది రోజు ఉదయం 10:30 గంటలకు స్వతహాగా కాని వకీలు ద్వారా కాని హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనియెడల కోర్టువారు మీ పరోక్షమందు తీర్మానించెదరు.

(By Court Order)
A. Channappa, Advocate, Anantapuramu.

విద్యార్థిని మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

ఉరవకొండ : విద్యార్థిని కీర్తన మృతికి కారణమైన గుంతకల్లు పట్టణంలోని శ్రీవిద్య ప్రయివేట్ పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇప్పటికీ అనేక పాఠశాలల్లో ఇలాంటి ప్రమాదాలు పొంచి ఉన్నాయన్నారు. అలాంటి వాటిని గుర్తించి భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థుల మృతికి కారణం అవుతున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పురుషోత్తం, భీమేష్, పృథ్వీరాజ్, గణేష్, రాము, రషీద్, స్వర్ణసాగర్, ధనంజయ పాల్గొన్నారు.

వాల్మీకి సంఘం యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాసులు

అనంతపురం : వాల్మీకి, బోయల సంఘం యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా రామగిరి మండలం పెద్దకొండాపురం గ్రామానికి చెందిన శ్రీనివాసులు నియమితులయ్యారు. ఈమేరకు అనంతపురం టౌన్ రుద్రంపేట బైపాస్‌లో ఉన్న వాల్మీకి కళ్యాణ మండపంలో శనివారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎపి విబిఎస్ జిల్లా అధికార ప్రతినిధి కేశవ, రాష్ట్ర సలహాదారు మోపూరి ఈశ్వర్, రాష్ట్ర యువజన విభాగం ఇన్‌ఛార్జి నక్కా మహేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని కేసులు పెట్టినా బెదిరేదిలేదు..

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అక్రమంగా ఎన్ని కేసులు పెట్టినా.. ఎంత మందిని జైలులో పెట్టినా.. బెదిరేది లేదని టిడిపి నగర అధ్యక్షుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి మారుతీకుమార్‌గౌడ్ స్పష్టంచేశారు. 'బాబుకు తోడుగా.. సైకోపై పోరాటానికి మేము సైతం' పేరుతో టిడిపి అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 11వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందన్నారు. ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు. ఏ తప్పు చేయని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేసి జైలు పాలు చేశారన్నారు. బాబు కోసం ప్రాణత్యాగానికైనా మేమంతా సిద్ధంగా ఉన్నామని, ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, వచ్చి ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారమన్నారు. సాయంత్రం దీక్షను బిషప్ శామ్యూల్ శ్రీనివాస్, పాస్టర్ కృపాదాస్ నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింపజేశారు. దీక్షలకు సంఘీభావంగా సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, నాయకులు అల్లీపీరా, టిడిపి సీనియర్ నాయకులు ఆలం నరసానాయుడు, ఆదినారాయణ, డిష్.నాగరాజు, సుధాకర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రాజారావు, సరిపూటి రమణ, నటేష్ చౌదరి, నగర అధ్యక్షురాలు విజయ శ్రీ రెడ్డి, సరళ, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, తదితరులు మద్దతు తెలిపారు. ఈ దీక్షలో టిడిపి మైనార్టీ నాయకులు జేయం బాషా, రఫీక్ ఆహమ్మద్, మాజీ కోఆప్షన్ మెంబర్ షరీనా, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు రాయదుర్గంలో చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, తదితరులు సంఘీభావం తెలిపారు. అనంతరం దీక్షలో పాల్గొన్నారు. వీరితోపాటు టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మాసూల చంద్రమోహన్, టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి బ్యాళ్ల నాగేంద్ర, నియోజకవర్గ తెలుగు యూత్ అధ్యక్షుడు నరేంద్రకుమార్‌యాదవ్, బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యగూర పెద్దన్న, నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి లోలూరు నారాయణస్వామి, మాజీ ఎంపిటిసి చంద్రాయుడు తదితరులు సంఘీభావం తెలిపారు.

నార్పలలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు

దీక్షల్లో టిడిపి నాయకులు

అనంతపురంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న టిడిపి నాయకులు

ఉరవకొండ : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం కూడా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైసిపి ప్రభుత్వం రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు నమోదు చేయిస్తోందన్నారు. జగన్ అవినీతిని, అక్రమాలను ప్రశ్నించిన వారందరిపై కూడా కేసు నమోదు చేసి జైలుకు పంపడం సర్వసాధారం అయిందన్నారు. ముఖ్యంగా సిఎం జగన్ ఓ నియంతలా వ్యవహరిస్తున్నాడని మండి పడ్డారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నార్పల : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ మండలంలో చేపట్టిన రిలేనిరాహార దీక్షలు శనివారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వచ్చి ప్రజా క్షేత్రంలోకి అడుగు పెడతారని ధీమా వ్యక్తం చేశారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును సిఎం కాకుండా అడ్డుకోలేరన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రంగారెడ్డి, ఎర్రినాగప్ప, రాఘవనాయుడు, జాఫర్, రాజన్న, వెంకట నారాయణమ్మ, చంద్రబాబు, వెంకటనారాయణరెడ్డి, లక్ష్మినారాయణ, తలారి కుళ్లాయప్ప, మల్‌రెడ్డి, యర్రగొర్ల నాగన్న, తిరుపతినాయుడు, ధనుంజయ, పీరా, నారాయణస్వామి, సత్యనారాయణరెడ్డి, గుత్తా నాయుడు, రామానాయుడు, గంగాధర్‌నాయుడు, సత్తి, పాపారాయుడు, వెంకటరాముడు, నారాయణస్వామి, రామాంజనేయులు, కమలాకర్, పెద్దుల నాయుడు, ఆలం శ్రీనా, భక్తవక్చల్, సత్తయ్య, భాస్కర్, ప్రకాష్, గణేష్, ప్రశాంత్, రాజేష్, ఓబిలేసు, నాగలింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం : రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి విమర్శించారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 10వ రోజుకు చేరుకున్నాయి. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, రామ్మోహన్‌చౌదరి, మారుతీచౌదరి, వైపీ రమేష్, గొల్ల వెంకటేశులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.